## సొంతూరికి గల్ఫ్ మృతదేహం

వేములవాడ రూరల్, ఆగస్టు3: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రికి చెందిన పెండ్యాల చంద్రకాంత్ (55) దుబాయిలో అనారోగ్యంతో మృతిచెందగా శనివారం మృతదేహం స్వగ్రామానికి చేరుకున్నది. చం ద్రకాంత్ 15 సంవత్సరాలుగా ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్తున్నాడు. ఇటీవల అనారోగ్యంతో దుబాయ్‌లోని ఓ దవాఖానలో చేరిన ఆయన గత సోమవారం మరణించారు. కాగా శనివారం మృతేదహం ఇంటికి చేరుకోగా భార్యాబిడ్డలు గుండెలవిసేలా రోదించారు.

## మిత్రుల స్మరణలో సేవా కార్యక్రమాలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3: గతేడాది సిరిసిల్ల రగుడు బైపాస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించి బండి సందీప్, బండి బాబు స్మృత్యార్థం వారి మిత్రులు, అంబేద్కర్ యూత్ సభ్యులు శనివారం గొల్లపల్లిలో సేవా కార్యక్రమాలు చేశారు. రెండు ప్రైమరీస్కూళ్లు, అంగన్‌వాడీల్లో భోజనాలు ఏర్పాటు చేశారు. హైస్కూల్ స్టూడెంట్స్‌కు పరీక్ష ప్యాడ్లు, స్కేళ్లను పంపిణీ చేశారు. ఇక్కడ పాటి దేవయ్య, పుట్టి రాములు, బండి సత్తయ్య, పుట్టి రాజు, బండి శిరీష, పసుల కిషన్, పాశం హరీశ్, చీకట్ల సతీశ్, హెచ్‌ఎం పాక మురళీధర్ ఉన్నారు.

## వర్గీకరణపై సంబురాలు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 3: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో గోపాలరావుపల్లెలో శనివారం ఎమ్మార్పీఎస్ నేతలు సంబురాలు జరుపుకున్నారు. మందకృష్ణ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బొల్లారం చంద్రమౌళి, కో కన్వీనర్ పసుల క మాలకర్, మాజీ ఎంపీటీసీ ములిగే దు ర్గాప్రసాద్, నాగరాజు, బాబు దేవయ్య ఉన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★ ప్రముఖ కార్పొరేట్ కాలేజ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ అనుభవంగల యువకులు కావలెను. జీతం: 35K+TA, అర్హత: గ్రాడ్యుయేషన్, ఏరియా: కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాలవారు సంప్ర: 7731069689. NT-332611

WANTED

★ హరికృష్ణ హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899. NT-325779-All

TO-LET

★ కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల రోడ్డు బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో గ్రౌండ్ షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808. NT-331217

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాథియాన్ 50% EC, ఫైత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO టెంపుల్, ఫోగింగ్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్, గ్రామ పంచాయితీలకి సప్లై చేయబడును.
9346771599, 8790185234, 9701298656

RENT / LEASE

★ అల్గునూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్‌లోపల 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808. NT-331218

RENT / LEASE

★ అల్గునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808. NT-331219

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194


# వ్యసనాలకు బానిసలు కావద్దు

- నార్కోటిక్స్ సీఐ కృష్ణమూర్తి
- ముస్తాబాద్ గురుకుల స్కూల్‌లో డ్రగ్స్ అనర్థాలపై అవగాహన



మాట్లాడుతున్న సీఐ కృష్ణమూర్తి



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ముస్తాబాద్. ఆగస్టు 3: విద్యార్థులు వ్యసనాలకు బానిసలుగా మారి విలువైన భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని నార్కోటిక్స్ సీఐ కృష్ణమూర్తి, ఎస్ఐ గణేష్ ఉద్బోధించారు. మాదక ద్రవ్యాలతో కలిగే దుష్పరిణామాలపై శనివారం ముస్తాబాద్ గురుకుల స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. విద్యార్థులు ఉత్తమ చదువులు చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ పోలీసు సిబ్బంది ఉన్నారు.

### గంజాయి రహితంగా తీర్చిదిద్దుతాం

ఇల్లంతకుంట, అగస్టు 3 : ఇల్లంతకుంట మండలాలన్ని గంజాయి రహితంగా తీర్చిదిద్దుతామని, ఇందుకు ప్రజల సహకారం అవసరమని ఎస్ఐ కదిరె శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై కన్నేసి ఉంచాలన్నారు. నెలరోజుల్లో గంజాయి కేసుల్లో 20 మందిని రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు. గంజాయి విక్రేతలు, సేవిస్తున్న వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని, వారిపేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

# తల్లిపాలే శిశువుకు శ్రేయస్కరం



చందుర్తి: తల్లులకు సూచనలిస్తున్న వైద్యాధికారి



రుద్రంగి: అన్నప్రాసన చేస్తున్న టీచర్

వేములవాడ, ఆగస్టు 3: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం వేములవాడ ఎస్సీ కాల నీ, ఇతర అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. పుట్టిన అరగంటలోపే శిశువుకు ము ర్రు పాలు పట్టించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సరస్వతి, ముణెమ్మ, మీనాక్షి, కృష్ణకుమారి ఉన్నారు.

వేములవాడ రూరల్, ఆగస్టు 3: వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతను తల్లులు, గర్భిణులకు టీచర్లు వివరించారు. అంగన్‌వాడీ టీచర్ బాబాయమ్మ, ఆశ లక్ష్మి, ఏఎన్‌ఎం సుజాత ఉన్నారు.

చందుర్తి,ఆగస్టు 3: నర్సింగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. డాక్టర్ ఐశ్వర్య బాలింతలు, గర్భిణులకు తల్లిపాల శ్రేష్టతను వివరించారు. చిన్నపిల్లల బరువు, ఎత్తులను కొలతలు వేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు చేశారు. అవసరమున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ కార్యదర్శి జ్యోతి, ఏఎన్ఎంలు పుష్ప,రాధిక, ఆశ కార్యకర్తలు ప్రవంతి, గంగాజల, మానస, అంగన్‌వాడీ టీచర్లు శోభ, అనిత ఉన్నారు.

రుద్రంగి, ఆగస్టు 3: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం రుద్రంగిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన శిశువులకు అరగంటలోనే ముర్రుపాలు పట్టిస్తే వ్యాధినిరోధకత పెరుగుతుందని చెప్పారు. కార్యదర్శి రాందాస్, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, మంజుల, సరిత, అనసూయ, కవిత, శారద, సువర్ణ, నిర్మల, అంజలి, రజిత, ఆశ కార్యకర్త శశికళ ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3: ఎల్లారెడ్డిపేటతో పాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టతను వివరించారు. ఇందులో ఆశ కార్యకర్తలు, ఏన్ఎంలు ఉన్నారు.

వీర్నపల్లి, అగస్టు 3: పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని అంగన్‌వాడీ టీచర్లు రాధిక, మల్లీశ్వరి, పద్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వన్‌పల్లి, శాంతినగర్ అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు అన్నప్రాసన చేశారు. బాలింతలు, గర్భిణులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం మంజుల, ఆశ కార్యకర్తలు స్వప్న, ప్రేమలత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## 'నీట్'లో ప్రణతి సత్తా

తెలంగాణ చౌక్, ఆగస్టు 3: నీట్ ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన కొండం ప్రణతి అనే విద్యార్థిని సత్తా చాటింది. స్టేట్ లెవల్‌లో 136వ ర్యాంక్ సాధించింది. సిరిసిల్లకు చెందిన కొండం శ్రీనివాస్, మంజుల చిన్న కూతురు ప్రణతి పట్టణంలోని సిద్ధార పా ఠశాలలో పదోతరగతి, హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చదివింది. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలకు మొదటి సారి హాజరై జాతీయస్థాయిలో 8100 ర్యాంక్, రాష్ట్రస్థాయిలో136 ర్యాంక్‌ను సాధించింది. నీట్‌లో ప్రణతికి మెరుగైన ర్యాంకు రావడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## జంగిల్ క్యాట్ దాడిలో లేగ దూడ మృతి

చందుర్తి,ఆగస్టు 3: మండలంలోని దేవుని తండాలో పశువుల పాకపై శుక్రవారం అర్ధరాత్రి జిట్ర పులి (జంగిల్ క్యాట్) దాడి చేసి లేగ దూడను చంపేసింది. వట్టిమల్ల ఎఫ్ఎస్వో అన్వర్‌హుస్సేన్ తెలిపిన వివరాల ప్రకారం.. సరిలాల్ అనే రైతు రోజు మాదిరిగానే లేగ దూడను పశువుల పాకలో కట్టేశాడు. శనివారం ఉదయం పశువుల పాకకు వెళ్లి చూడగా లేగదుడా విగతజీవిగా కనిపించింది. అటవీఅధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని పరిశీలించారు. జంగల్ క్యాట్ దాడిలోనే దూడ మృతి చెందని నిర్ధారించారు.

## వైద్యాధికారుల తనిఖీ

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 3: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానలను అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నార్మల్, సీజేరియన్ డెలివరీల వివరాలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డెంగ్యూ, మలేరియా పాజిటివ్ బాధితుల సమాచారాన్ని డీఎంహెచ్‌వో కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు. సీహెచ్‌వో బాలచంద్రం, హెచ్ఈ బా లయ్య, ఎంపీహెచ్ఏ మహేశ్‌గౌడ్ ఉన్నారు.

## మద్యం మత్తులో యువకుల వీరంగం

### బ్యాగులు అమ్మే వ్యక్తిపై దాడి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3: మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు శనివారం ఎల్లారెడ్డిపేటలో వీరంగం సృష్టించారు. స్థానిక బస్టాండ్ వద్ద బ్యాగులు విక్రయిస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలీమ్‌పై దాడి చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులతో కూడా దురుసుగా ప్రవర్తించారు. వీరిని ఠాణాకు తరలించి కొద్దిసేపటి తర్వాత వదిలిపెట్టడం చర్చనీయాంశమైంది.

# శ్రావణానికి సిద్ధమైన రాజన్న సన్నిధి



వేములవాడ రాజన్న ఆలయం

వేములవాడ టౌన్, ఆగస్టు 3: శ్రావణ మాస వేడుకలకు రాజన్న ఆలయం సిద్ధమైంది. సోమవారం నుంచి సెప్టెంబర్ 2 వరకు పలు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వమిస్తామని ఆలయ ప్రధానార్చకులు నమిలకొండ ఉమేశ్‌శర్మ శనివారం వెల్లడించారు. ఆగస్టు 5, 12, 19, 26, సెప్టెంబర్ 2 తేదీలు సోమవారాల్లో ఉదయం స్వామి వారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం 6 గంటలకు మహామండపంలో మహాలింగార్చన, 3వ సోమవారం భీమేశ్వరాలయంలో మహాలింగార్చన, ఈ నెల 9, 16, 23, 30 తేదీల్లోని శుక్రవారాల్లో రాజరాజేశ్వరిదేవీకి ఉదయం, సాయంత్రం చతుషష్ఠ్యుపచారపూజలు, సాయంత్రం మహాలక్ష్మీ అమ్మవారికి షోడషోపచార పూజలు ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. శ్రావణశుద్ధ పూర్ణిమ సోమవారం 19న రాఖీపౌర్ణమి సందర్భంగా ఆలయంలో రుగ్వేద ఉపాకర్మ, యజుర్వేద ఉపాకర్మ, రెండో శుక్రవారం 16న వరలక్ష్మీవ్ర తం, 23వ తేదీ మూడో శుక్రవారం అనంతపద్మనాభస్వామివారికి పంచోపనిషత్తులద్వారా అభిషేకాలు, మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చన ఉంటుందన్నారు. 26న కృష్ణాష్టమిని అట్టహాసంగా నిర్వహిస్తామని వెల్లడించారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వేములవాడ, ఆగస్టు 3: రాష్ట్ర నలుమూ ల నుంచి వచ్చే భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ ఆటోడ్రైవర్లకు సూచించారు. శనివారం వేములవాడ ఆటో కార్మికులతో సమావేశమయ్యారు. శ్రావణమాసం సందర్భంగా రాజన్న సన్నిధికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నా రు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. ఎస్ఐలు రమేశ్, శ్రీనివాస్, యూనియన్ నేత పాషా ఉన్నారు.

కోనరావుపేట, ఆగస్టు 3: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ శేఖర్‌రెడ్డి సూచించారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిమితికి మించి ప్ర యాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు.

## రథశాలపై పట్టింపేది?



రథంపై మురిగిపోయిన పూల దండలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3: మండలకేంద్రంలోని రథశాలపై పట్టింపు కరువైంది. ఓ వైపు వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణంలో ప్రాతినిధ్యం కోసం పోటీపడుతున్నారు. మరోవైపు వేణుగోపాలస్వామి రథాన్ని మాత్రం పట్టించుకోవడంలేదు. ఎనిమిది నెలల కిందట రథోత్సవం తర్వాత రథాన్ని రథశాలకు తరలించారు. కానీ దండలు తీయడం మరిచారు. అవి మురిగిపోయి రథం కర్ర దెబ్బతింటున్నది. రథశాల భవనం పైకప్పు పెచ్చులూడుతున్నది. పొలాల మధ్య ఉండడంతో గోడలు పాకురుపట్టాయి. ఇలా రథశాల శిథిలమవుతున్నా ఆలయ కమిటీ పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

## పూర్తికాని వంతెన నిర్మాణం

- వర్షాలకు కొట్టుకుపోయిన ప్రత్యామ్నాయ దారి



తెగిపోయిన ప్రత్యామ్నాయ దారి

బోయినపల్లి, ఆగస్టు 3 : మండలంలోని స్తంభంపల్లి వద్ద నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పూర్తికాలేదు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా వేసిన రహదారి శుక్రవారం రాత్రి పడిన వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బోయినపల్లి నుంచి వేములవాడకు వెళ్లేందుకు ఈ రహదారి అత్యంత ముఖ్యమైనది. కాగా, ప్రత్యామ్నాయ దారికి వెంటనే మరమ్మతు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## సిబ్బందిపై దాడికి యత్నం

వీర్నపల్లి, అగస్టు 2: బేస్‌క్యాంపు సిబ్బందిపైకి ఓవ్యక్తి దాడికి యత్నించాడు. రాశిగుట్ట తండా అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్ పనులు చేపడుతున్నారు. నాటిన మొక్కలపై నుంచి తండాకు చెందిన రామవత్ మోహన్ శనివారం ట్రాక్టర్ తీసుకెళ్లి ధ్వంసం చేస్తుండగా బేస్‌క్యాంపు సిబ్బంది రాజు, రాము, శ్రీనివాస్, సాయికిరణ్, ప్రవీణ్ అడ్డగించారు. ఈ క్రమంలో మోహన్ వారిపై దాడికి యత్నించాడు.



మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

# పాలకులు హామీలు అమలు చేయాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

వేములవాడ, ఆగస్టు 3: పాలకులు రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వేములవాడలోని ఓ ఫంక్షన్‌హాలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టం తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ. 12వేల భృతి చెల్లించాలని, 50 ఏండ్లు నిండిన వారికి నెలకు రూ. 6వేల పింఛన్ ఇవ్వాలన్నారు. ఉపాధి పథకం కింద 200రోజుల పని దినాలు కల్పించి రోజు వారి కూలి రూ. 700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీల్లోనూ ఉపాధి స్కీంను అమలు చేయాలన్నారు. ఇండ్లు లేని పేదలకు గృహజ్యోతి కింద రూ. 5 లక్షలు ఇవ్వడమే గాకుండా ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి రూ. 6 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని, లేదంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాడతామన్నారు. ఇందులో సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కాంతయ్య, నక్క బాలమల్లేశ్, నేతలు సృజన్ కుమార్, వెంకటేశ్వర్లు, జంగ య్య, యేసు, లింగారెడ్డి ఎగుర్ల మల్లేశం, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, రాములు ఉన్నారు.

# వేములవాడ దవాఖానలో వైద్యాధికారులు



పెంచలయ్యకు పూల మొక్కను అందజేస్తున్న డాక్టర్ సంతోష్‌చారి

వేములవాడ, ఆగస్టు 3: వేములవాడ ప్రాంతీయ దవాఖానను జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్యాధికారి వసంత్ కుమార్ శనివారం సందర్శించారు. దవాఖానలో సేవలతీరుపై ఆరా తీశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాలేటివ్ కేర్, జిల్లా త్వరిత కేంద్రాలను సందర్శించి రోగులతో మాట్లాడారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా అధికారులకు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ చారి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుభాషిని, తిరుపతి, వెంకటరమణ, సీఈవో నాగభూషణం, సూపర్‌వైజర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

### పీహెచ్‌సీ తనిఖీ

కోనరావుపేట, ఆగస్టు 3: కోనరావుపేట పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజుగోపాల్ శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. వైద్యసిబ్బందికి సూచనలు చేశారు. అలాగే మర్రిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాల, నిమ్మపల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇక్కడ మండల వైద్యాధికారి వేణుమాధవ్, సీహెచ్‌వో బాల చంద్రం, కృష్ణమూర్తి, సూపర్‌వైజర్ రషీద్, ఫార్మాసిస్ట్ సతీశ్ ఉన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం



లక్కీడ్రా విజేతకు బహుమతి అందజేస్తున్న ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

వేములవాడ రూరల్, ఆగస్టు3: ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం సురక్షితమని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి అన్నారు. శనివారం వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో లక్కీడ్రా విజేతల ఎంపిక కార్యక్రమానికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం సంతోషకరమన్నారు. హైదరాబాద్‌కు నడిచే డి లక్స్ బస్సులో ప్రయాణించే మహిళల కోసం ప్రత్యేకంగా లక్కీడ్రాను పెట్టడం సంతోషకరమన్నారు. అనంతరం విశాలషా పింగ్‌మాల్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులను అందజేశారు. రేగూరి సుజాత, అఖిల, ర మ్య లక్కీడ్రాలో ఎంపికయ్యారు. ఇందులో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ సత్యనారయణ, ఆఫీస్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, పీఆర్‌వో శ్రీనివాస్, మల్లేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వేములవాడకు ప్రధాని మోదీ ఏమిచ్చారు?

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఆగస్టు 3: దేశ ప్రధాని హోదాలో మోదీ వేములవాడకు వచ్చి ఏమి ఇచ్చారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. శనివారం ఆయన వేములవాడలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం కాదని, మోదీ ఏమిచ్చారో చెప్పాలని నిలదీశారు. రేవంత్ సర్కారు రాజన్న ఆలయ అభివృద్ధికి బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించిందని తెలపారు. కానీ కొందరు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. త్వరలోనే ముంపు బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహేశ్, శ్రీనివాస్, లక్ష్మీరాజం, చిలుక రమేశ్, కొమురయ్య, రాకేశ్ ఉన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

కలెక్టరేట్, ఆగస్టు 3: పెండింగ్‌లోని ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

# భూ సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టండి



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సందీప్

కలెక్టరేట్, ఆగస్టు 3: పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలని సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ ఆఫీసు నుంచి వీసీ ద్వారా కలెక్టర్లు, తహసీల్దార్లతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ధరణి అప్లికేషన్లపై ఆరా తీశారు. నూ తన ఆర్వోఆర్ చట్టం కింద రికార్డుల సవరణకు అవకాశం ఉన్నదన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సీసీఎల్ఏ వెబ్‌సైట్ www .ccla. telangana. gov. in ద్వారా లేదా ror-rev@ te langana.gov.in మెయిల్ ద్వారా ఆగస్టు 23లోగా తెలియజేయాలని సూచించారు. వీసీలో కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా మాట్లాడుతూ జిల్లాలో ధరణి ద్వారా మొత్తం 3240 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 737 అర్జీలను ఆమోదించి 2501 దరఖాస్తులను తిరస్కరించామన్నారు. ప్రస్తుతం 969 ధరణి దరఖాస్తుల పెండింగ్‌లో ఉన్నాయని, కలెక్టర్ వద్ద 114, అదనపు కలెక్టర్ వద్ద 318, ఆర్డీవోల వద్ద 327, తహసీల్దార్ల వద్ద 210 పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. వీసీలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఉన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యవర్గం

వేములవాడ రూరల్, ఆగస్టు 3: రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీరాజ్ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింగోజు శ్రీధర ఆకారపు రాణి పేర్కొన్నారు. శనివారం రాత్రి జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా పూరెళ్ల రఘువరన్ (వేములవాడ), ఉపాధ్యక్షులుగా సిలువరి సుమన్, ప్రధాన కార్యదర్శిగా మల్లగల్ల ఆనంద్, కోశాధికారిగా మామిడిపల్లి ప్రియాంక, సహాయ కార్యదర్శులుగా న్యాలకంటి రాజశేఖర్, భూక్య ధనుశ్, ప్రచారకర్తగా గోడిసెల శ్రీధర్, కార్యనిర్వహణ కార్యదర్శిగా శాసన హరీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎంపిక పోటీలు రేపు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 3 : జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న స్థానిక మినీ స్టేడియంలో అండర్-12,18,23 అథ్లెటిక్స్ పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ చూపిన వారు ఆగస్టు 10న మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. వివరాలకు 7901464456, 9392880231లో సంప్రదించాలని కోరారు.

## తహసీల్దార్‌కు వినతి

కోనరావుపేట, ఆగస్టు 3: పెండింగ్ బిల్లులు చెల్లించాలని శనివారం మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇందు లో జిల్లా అఖిల భారత ప్రజాతంత్ర కార్యదర్శి జవ్వాజి విమల, కార్మికులు కవిత, బాలమణి, భాగ్యవ్వ, సత్తవ్వ ఉన్నారు.

## బాధితులకు చేయూత

కోనరావుపేట, ఆగస్టు 3 : మండలంలోని మంగళ్లపల్లికి చెందిన నంది సత్తయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించగా వారి కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం శనివారం అందజేశారు. ఇందులో ఊరడి మధు, సాసాల సురేశ్, కోటగల్ల దివాకర్, ఉప్పుల శ్రీకాంత్, కొమిరెడ్డి గంగాధర్, సాసాల శ్రీనివాస్, రాజు, మధుకర్, జలంధర్, ప్రశాంత్ ఉన్నారు.

## పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పెంచాల

వేములవాడ, ఆగస్టు 3: వేములవాడ జడ్పీస్కూల్ హిందీ టీచర్ పెంచాల సత్యనారాయణ పీఆర్టీయూ (టీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యాడు. శనివారం రాష్ట్ర అధ్యక్షుడు ఉమాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. సత్యనారాయణకు పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మ్యాడారం హరికృష్ణ. ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి హరిందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## ఈఎస్ఐ దవాఖాన పనులు చేపట్టాలి

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 3: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులో కేంద్ర బీడీ కార్మిక దవాఖాన (ఈఎస్ఐ) నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను తంగళ్లపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. 2012 లోనే ఉమ్మడి కరీంనగర్,మెదక్, నిజామాబాద్ జిల్లాలలోని కార్మికుల కోసం ఈ దవాఖన మంజూరు చేయగా, బద్దెనపల్లిలో 15 ఎకరాల భూమి కేటాయించారని వివరించారు. 15 ఎకరాల్లో ప్రహరీ నిర్మాణం చేశారని, నాంపల్లిలోని ఆర్‌అండ్ఆర్ కాలనీలో తాత్కాలికంగా దవాఖాన కొనసాగుతుందని బండి సంజయ్‌కు వివరించారు. వెంటనే ఈఎస్ఐకు దవాఖాన నిర్మాణ పనులను చేపట్టాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని శ్రీధర్‌రావు చెప్పారు. కలిసిన వారిలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ఇటికల రాజు, నాయకులు కలికోట కాళీచరణ్, భవిత, బొల్గం భాస్కర్‌గౌడ్ ఉన్నారు.

## చిక్కాల పరామర్శ

గంభీరావుపేట, ఆగస్టు 3: మండలంలోని సముద్రాలింగాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కమ్మరి రాజారాంను సెస్ డైరెక్టర్ చిక్కాల రామారావు శనివారం పరామర్శించారు. గంభీరావుపేట సెస్ డైరెక్టర్ నారాయణరావు, తంగళ్లపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, సర్పంచ్ మోతె రాజిరెడ్డి, సుభాష్, బుల్లి మహేశ్, శంషాద్దీన్ ఉన్నారు.

## వాహన తనిఖీలు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 3: తంగళ్లపల్లి మండలం తాడూరు చౌరస్తాలో శనివారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న స్కూల్‌వ్యాన్లు, ఆటోలను ఆపి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని ఎస్ఐ సుధాకర్ సూచించారు. హెడ్ కానిస్టేబుల్ కే సుధాకర్ ఉన్నారు.